**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TEL TEL 12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట బుధవారం 11 జూన్ 2025 పేజీలు : 6 వెల : 2.00


## ఆన్‌లైన్ బెట్టింగ్‌లతో మరో యువకుడు మృతి




రాజన్నసిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం దేశాయిపల్లెలో ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటుపడిన ఓ యువకుడు అప్పులపాలు కావడంతో ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే గ్రామానికి చెందిన తుమ్మల వంశీ (20) ఇంటర్ పూర్తి చేసి కార్ మెకానిక్ షాపులో పనిచేస్తున్నాడు. వంశీ మూడేండ్లుగా ఆన్‌లైన్ బెట్టింగ్స్ పెడుతున్నాడు. ఇందుకోసం ఫ్రెండ్స్‌తో పాటు తెలిసిన వారి వద్ద సుమారు రూ. 10 లక్షల వరకు అప్పు తీసుకున్నాడు. డబ్బులన్నీ బెట్టింగ్‌లో పోవడం, ఇంట్లో విషయం తెలియడంతో యువకుడిని మందలించారు.దీంతో మనస్తాపానికి గురైన వంశీ సోమవారం ఉదయం పొలం వద్దకు వెళ్లి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన సమీపంలోని రైతులు కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతుడి తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాంమోహన్ తెలిపారు.

## గర్ల్ ఫ్రెండ్ కోసం సొంత ఇంటికి కన్నం వేసి కన్నతల్లి బంగారం మాయం చేసిన పుత్రుడు



**వరంగల్ జూన్ 10(మనవార్త ప్రతినిధి):**ప్రేయసితో జల్సా కోసం దొంగతనానికి పాల్పడిన గుర్రపు జయంత్ 24 గంటల్లో దొంగతనం కేసును ఛేదించిన మిల్స్ కాలనీ పోలీసులు.ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా పట్టుకోలేరేమో కానీ పోలీసులు పట్టుకుంటారని తెలిపిన వరంగల్ ఎసిపి నందిరాం నాయక్.ఇంటి దొంగ నుంచి 11.16 తులాల బంగారం స్వాధీనం నిందితుడి వివరాలను మీడియా సమావేశంలో వెల్లడించిన ఏసీపీ నందిరామ్ నాయక్.వరంగల్ జిల్లా కేంద్రంలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని పడమర కోటకి చెందిన గుర్రపు రామకృష్ణ ఇంట్లో ఆదివారం జరిగిన దొంగతనం కేసును పోలీసులు 24 గంటల్లో ఛేదించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం ఫిర్యాదు దారుడు రామకృష్ణ ఫ్యామిలీ హైదరాబాద్ కి ఫంక్షన్ కోసం వెళ్లి మరలా అదే రోజు రాత్రి 08.30 గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చి చూడగా ఇంటిలో బీరువా తాళాలు తెరిచి కనిపించాయి. దీంతో వారు ఆ బీరువాను వెతకగా అందులో ఉండవలసిన మొత్తం 16 తులాల బంగారు బంగారు ఆభరణాలు కనిపించకపోవడంతో పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.మిల్స్ కాలనీ పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి సెంట్రల్ జోన్ డీసీపీ సలీమా బేగం ఆదేశాల మేరకు, వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ ఆధ్వర్యంలో మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేశ్, సిబ్బంది వెంటనే దర్యాప్తు ప్రారంభించి నిందితుడిని మంగళవారం ఉదయం పోర్ట్ రోడ్ జంక్షన్ వద్ద పట్టుకున్నారు.పోలీసులు పోర్ట్ రోడ్ జంక్షన్ వద్ద వాహన తనిఖీ నిర్వహిస్తుండగా నిందితుడు పోలీసులను చూసి పారిపోతుండగా అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా అతని వద్ద నుంచి 11.16 తులాల బంగారం రికవరీ చేశారని, నిందితుడు ఫిర్యాదుదారుడు గుర్రపు రామకృష్ణ కుమారుడేనని తెలిపారు.నిందితుడు తన గర్ల్ ఫ్రెండ్ తో జల్సాలు చేయడానికి డబ్బులు అవసరమైందని, అలాగే కొన్ని అప్పులు తీర్చేందుకు ఇంట్లో ఉన్న బంగారం ఎవరికి తెలియకుండా దొంగతనం చేశానని పోలిసులు ముందు ఒప్పుకున్నట్లు తెలిపారు.ఈ క్రమంలోనే బంగారం కరిగించి అమ్ముదామని వెళ్తుండగా పోలీసులు అతన్ని పట్టుకున్నారని తెలిపారు. దొంగతనం కేసుని ఛేదించడంలో ప్రతిభ కనపరిచిన మిల్స్ కాలనీ సీఐ బొల్లమ్ రమేశ్ ను, సిబ్బందిని వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ అభినందించారు.

## ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం పిల్లలతో కలిసి దూకిన తండ్రి



దేశ రాజధాని ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటన ద్వారకా ప్రాంతంలో ఉన్న ఓ అపార్ట్‌మెంట్‌లో జరిగింది. అయితే మంటలను తప్పించుకునే ప్రయత్నంలో తొమ్మిదో అంతస్తు నుంచి ఓ తండ్రి, తన ఇద్దరు కుమారులతో కలిసి కిందకు దూకేశాడు.దీంతో ఆ ముగ్గురు స్పాట్‌లో చనిపోయారు. ఆ భవనంలోని ఆరో అంతస్తు నుంచి ఒక్కసారిగా మంటలు వ్యాపించి భారీగా ఎగిసిపడటంతో ప్రాణాలు కాపాడుకోవడానికి చేసిన పొరబాటు ముగ్గురిని బలితీసుకుంది.ఢిల్లీలోని ద్వారకా సెక్టార్ -13లోని ఎం ఆర్ వి స్కూల్ సమీపంలో ఉన్న శపథ్ సొసైటీ అనే నివాస భవనంలోని 8, 9 అంతస్తులో మంగళవారం (జూన్ 10) ఉదయం 9:58 గంటలకు మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన అధికారులు సమాచారం అందించగా, ఘటన స్థలానికి ఎనిమిది ఫైర్ ఇంజన్లు చేరుకొని మంటల్ని అదుపు చేసే ప్రయత్నం చేశారు. భవనంలో మంటల్లో చిక్కుకున్న వారిని రక్షించడానికి అగ్నిమాపక శాఖ స్కై లిఫ్ట్‌ను కూడా మోహరించింది. అయితే అదే భవనంలో మంటల్లో చిక్కుకున్న పదేళ్ల వయసున్న ఇద్దరు పిల్లలు, వారి తండ్రి ప్రాణాలు కాపాడుకోవడానికి ఒక్కసారిగా 9వ అంతస్తు బాల్కనీ నుంచి కిందకి దూకేశారు. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.. తండ్రిని యష్ యాదవ్ (35)గా గుర్తించారు. యాదవ్ ఫ్లెక్స్ బోర్డు వ్యాపారి. సంఘటన అనంతరం వారిని హుటాహుటీన ఆసుపత్రికి తరలించగా అప్పటికే వారు మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఇక అదే అంతస్థులో ఉన్న యాదవ్ భార్య, వారి పెద్ద కుమారుడిని అగ్నిమాపక సిబ్బంది కాపాడారు. వీరిని చికత్స కోసం ఐజిఐ ఆసుపత్రికి పంపబడ్డారు.పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అగ్ని ప్రమాదం సమయంలో ఆర్తనాదాలు మిన్నుముట్టాయి. అగ్నిమాపక దళానికి చెందిన సిబ్బంది అపార్ట్‌మెంట్‌లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. షాపత్ సొసైటీ నివాసితులందరినీ సిబ్బంది ఖాళీ చేయించారు. ప్రమాద తీవ్రతను అరికట్టేందుకు అక్కడి విద్యుత్ సరఫరా, గ్యాస్ కనెక్షన్లను పూర్తిగా ఆపివేశారు. కాగా అగ్ని ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో ఫీజులో 50 శాతం రాయితీ




తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులకు గుడ్ న్యూస్ చెప్పింది. వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో ఫీజులో 50 శాతం రాయితీ ప్రకటించింది.ఈ మేరకు హైదరాబాద్ డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ రోహిణి ఉత్తర్వులు జారీ చేశారు.హైదరాబాద్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో 50 శాతం వరకు ఫీజులో రాయితీ కల్పించాలని హైదరాబాద్ జిల్లా విద్యాశాధికారి (డీఈఓ) ఆర్.రోహిణి యాజమాన్యాలను కోరారు. దీనికి సంబందించిన ఉత్తర్వులను జూన్ 10న విడుదల చేశారు. హైదరాబాద్ లో పని చేస్తున్న జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లలో 50 శాతం వరకు ఫీజులో రాయితీ కల్పించాలని హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్ యూజే ు టీడబ్ల్యూజేఎఫ్) అధ్యక్షులు బి అరుణ్ కుమార్, కార్యదర్శి బి జగదీశ్వర్ కోరిన విషయం తెలిసిందే. దీనికి డీఈవో రోహిణి సానుకూలంగా స్పందించారు. వెంటనే ఉత్తర్వులు జారీ చేశారు.హైదరాబాద్ లో ఉన్న ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్ల మేనేజ్మెంట్లు జర్నలిస్ట్ ల పిల్లలకు ఫీజులో 50 శాతం వరకు రాయితీ కల్పించాలని కోరారు. డిప్యూటీ ఈవోలు, డిప్యూటీ ఐఓఎస్? (ఎంఈవో)లు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉత్తర్వులు జారీ చేయడం పట్ల డీఈవో రోహిణికి హెచ్ యూజే -టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు అరుణ్ కుమార్, కార్యదర్శి జగదీశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశాన్ని హైదరాబాద్ లోని జర్నలిస్ట్ లు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలి



**-డి ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకటరమణ.**

**జమ్మికుంట, జూన్ 10( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం లో జూన్ 10 నుండి జరుగుతున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని డి ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకటరమణ, డిప్యూటీ డి ఎం హెచ్ వో డాక్టర్ చందు మరియు పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ సన జవేరియా తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకట రమణగారు ఆరోగ్య మహిళ శిబిరానికి వచ్చిన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి మంగళవారం, శుక్ర వారం ఆరోగ్య మహిళా శిబిరం నిర్వహిస్తారని వైద్యురాలు సూచన మేరకు వైద్య పరీక్షలు చేసుకోవాలని, సుమారు 56 రకాల వైద్య పరీక్షలు చేస్తారని ప్రతి మహిళ కనీసం మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేసుకోవాలని కుటుంబం గురించి ఆలోచించే మహిళలు ముందుగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఒకవేళ అనారోగ్యం బారిన పడితే ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి నష్టపోకుండా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలని సూచించారు అలాగే వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత, వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు ముఖ్యంగా డ్రై డే మీద అవగాహన కల్పించారు ప్రతి మహిళ ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు,సివిల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి,పిఓఎంసిహెచ్ డాక్టర్ సనజవేరియా , జిమ్మికుంట ఆరోగ్య ఉప కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చందన, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్, సూపర్వైజర్స్ రత్నకుమారి, అరుణ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అల్వాల్ అభివృద్ధి కి నిధులు కోసం జోనల్ కమిషనర్ను కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజ్గిరి జిల్లా జూన్ 10 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అల్వాల్ సర్కిల్ పరిధిలో పలు అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్కు ప్రతిపాదనలు సమర్పించారు. ప్రత్యేకంగా హిందూ,ముస్లిం స్మశాన వాటికల అభివృద్ధి కోసం మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. శ్మశానాల వద్ద విద్యుత్, నీటి సరఫరా, రోడ్లు, కాంక్రీట్ పనులు వంటి వసతులపై దృష్టి సారించాలని సూచించారు. అదేవిధంగా రాబోయే మొహరంని దృష్టిలో ఉంచుకుని,పండుగ ఏర్పాట్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు మజ్లిస్ వేదికలు, తాత్కాలిక రోడ్లు, రాత్రి వెలుగులు,శుభ్రత వంటి అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,బోరా కమ్యూనిటీ ముస్లిం సోదరులు పాల్గొని జోనల్ కమిషనర్కు వినతి పత్రం అందజేశారు. అల్వాల్ పరిధిలో అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరేలా అభివృద్ధి పనులకు కృషి చేస్తామని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

## బూర్గంపాడు మండల సేవాలాల్ సేన నూతన కమిటీ ఎన్నిక




**(బూర్గంపాడు/ మనవార్త, 10, జూన్,25** )సేవాలాల్ సేన కమిటీ ఆధ్వర్యంలో సారపాక సేవలాల్ సేన కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంకి ముఖ్య అతిథిగా సేవలాల్ సేన రాష్ట్ర కో కన్వీనర్ బాణావత్ హుస్సేన్ నాయక్ విచ్చేశారు. ఈ సందర్భంగా నూతన మండల కమిటీని ఎన్నిక చేయడం జరిగింది. సేవాలాల్ సేన బూర్గంపాడు నూతన మండల కమిటీ అధ్యక్షుడిగా గుగులోతు రాంబాబు నాయక్ (సారపాక)మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా సురేష్ నాయక్ (సారపాక), మండల ప్రధాన కార్యదర్శి భూక్య వీరబాబు (కృష్ణ సాగర్ ),మండల అధికార ప్రతినిధి. బాణావత్ రత్నా కుమార్ నాయక్ (అంజనాపురం),ప్రచార కార్యదర్శి బుక్యా నరేష్ నాయక్ (ఉప్పుసాక). సారపాక సేవలాల్ సేన టౌన్ కమిటీ సారపాక టౌన్ అధ్యక్షులు అంగోతు రఘు( గాంధీనగర్) ప్రధాన కార్యదర్శి గూగులొత్ శంకర్ (రాజీవ్ నగర్)ఉపాధ్యక్షులు బాధావత నాగరాజు( భాస్కర్ నగర్) ,కార్యదర్శి బానోత్ రంగా (భాస్కర్ నగర్),ప్రచార కార్యదర్శి లాకావత హరిలాల్ (విజయనగరం). సారపాక టౌన్ యూత్ కమిటీ యూత్ అధ్యక్షులు భూక్య వినోద్ కుమార్( రాజీవ్ నగర్),ప్రధాన కార్యదర్శి బుక్య బిక్షం (గాంధీనగర్) ఉపాధ్యక్షులు,గుగులోత్ గణేష్ (ముత్యాలమ్మ పేట)బుర్గంపాడు మండల కమిటీ సలహాదారు. అజ్మీర రాంజీ ( గాంధీనగర్), ధరావత్ రాములు భాస్కర్ నగర్,లోక్య గారు (కృష్ణ సాగర్)ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవలాల్ సేన జిల్లా ప్రచార కార్యదర్శి ధరావత్ రాంబాబు నాయక్, మరియు సేవలల్ సేన కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన మండల నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ మండల%శీ% లో గిరిజన సమస్యలపై పోరాడుతామని మాపై నమ్మకంతో ఇచ్చిన సేవాలాల్ సేన రాష్ట్ర కో కన్వీనర్ బాణావత్ హుస్సేన్ నాయక్ గారికి బంజారా ఫైర్ బ్రాండ్ సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**చిన్న శంకరంపేటజూన్ 10 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి కేటీఆర్ జన్మదిన వేడుకలు చిన్న శంకరంపేట మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు, జన్మదినం పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వృద్ధులకు, పండ్లు, బ్రెడ్, పంపిణీ చేశారు అనంతరం స్థానిక బస్టాండ్ వద్ద మెదక్ చేగుంట రహదారిపై కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటు జన్మదిన వేడుకలు జరుపుకున్నారు, ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పూలపల్లి యాదగిరి యాదవ్ లు మాట్లాడుతూ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి కంటారెడ్డి తిరుపతిరెడ్డి తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీలో ఉ ండి కూడా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఉద్యమంలో పాల్గొనడం జరిగిందని, పేద వారీ కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు కూడా చేపట్టడం జరిగిందని వారు తెలిపారు, ఆ భగవంతుడు ఆయనకు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు కల్పిస్తూ ముందు ముందు మరింత ఉన్నత పదవులు అధిరోహించే విధంగా భగవంతుడు ఆశీర్వదించాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో చిన్న శంకరంపేట సొసైటీ చైర్మన్ అంజిరెడ్డి, టిఆర్ఎస్ జిల్లా నాయకులు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంపీటీసీ ప్రసాద్, అయ్యోరీ లక్ష్మణ్, రమేష్ నాయక్, ప్రభాకర్, సుంకర వెంకట్ గౌడ్, బాగా రెడ్డి, యాదగిరి, సంజీవరెడ్డి, లాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మతి స్థిమితం లేని యువతిపై అదృశ్యం



**జహీరాబాద్, జూన్ 10 (మన వార్త):** మతి స్థిమితం లేని యువతి అదృశ్యం అయినట్లు చిరాగ్ పల్లి ఎస్ఐ రాంరెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం జహీరాబాద్ మండలం బూచనెల్లి గ్రామానికి చెందినా సత్వార్ నస్రీన్ (18) తండ్రి సత్వార్ ఖదీర్ అనే యువతి గత కొన్ని సంవత్సరాల నుండి మతిస్థిమితం లేకుండా, పిచ్చి పిచ్చి గా ప్రవర్తించేది. ఈ నెల 6 వ తేది నాడు ఉదయం 10 గంటల సమయంలో వారి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఎక్కడికో వెళ్ళి తిరిగి ఇంటికి రాలేదు. గత మూడు నెలల క్రితం కూడా ఇలాగె పోవడంతో చిరాగ్ పల్లి పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి, క్షేమముగా పట్టుకొని కుటుంబ సభ్యులకు అప్పగించారు. తప్పి పోయిన యువతి తల్లి సత్వార్ షబానా పిర్యాదు మేరకు చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

### కులగణనలో జాప్య మెందుకు, అంత సమయ మెందుకు, 2027 లో కాదు 2025 లోనే

## మొదలెట్టి 2026 లో పూర్తి చెయ్యాలని కేంద్రానికి విజ్ఞప్తి



**-పొలాస నరేందర్ అధ్యక్షులు, బీసీ సాధికారిత సంఘం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా,..**

**వేములవాడ , జూన్ 10 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
దేశవ్యాప్తంగా జనగనణ తో పాటే కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడాన్ని బీసీ సాధికారిత సంఘం హర్షం ప్రకటించుచుండేనని,కానీ 2027 మార్చి 1 నుండి జనగణన సర్వేతో పాటుగా కులగణన సర్వే ప్రారంభిస్తామని షెడ్యూల్ ప్రకటించడాన్ని బీసీ సాధికారిత సంఘంతో పాటుగా బీసీ వర్గాలు,సామాజికవేత్తలు,మేధావి వర్గాలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తపరచడం జరుగుచుండేనని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు. దేశవ్యాప్తంగా పదెండ్లకొకసారి జనగణన చేపట్టాల్సి ఉండగా,కరోనా కారణంగా ప్రభుత్వాలు వాయిదా వేస్తూ ముందుకు సాగడం జరిగిందని,దేశంలో చివరి సారిగా 2011 లో రెండు దశల్లో జనాభా లెక్కలను సేకరించారని,సుమారు 16 ఏండ్ల తర్వాత మళ్ళీ జనగణన తో పాటుగా కులగణన చేపట్టుటకు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా షెడ్యూల్ ప్రకటించడం జరిగిందని నరేందర్ అన్నారు. పదెండ్లకొక్కసారు చేపట్టాల్సిన కులగణన అని వారి కారణాలవలన కేంద్ర ప్రభుత్వం చేపట్టలేకపోయిందని,16 ఏండ్ల నుండి కులగణన జరుగలేదని,2027 మార్చి 1 నుంచి జనగణన తో పాటుగా కులగణనను దేశవ్యాప్తంగా చేపట్టనున్నట్లు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా షెడ్యూల్ ప్రకటించడం తో బీసీ సాధికారిత సంఘం తో పాటుగా బీసీ వర్గాలు,సామాజికవేత్తలు,మేధావులు తీవ్ర నిరసనను వ్యక్తం చేస్తున్నారని నరేందర్ అన్నారు. ఇప్పటికే జనగణన జరుగక 16 ఏండ్లు కావచ్చుచుండేనని,కేంద్ర ప్రభుత్వం 2027 మార్చి 1 నుండి జనగణన తో పాటుగా కులగణన ప్రారంబిస్తామన ప్రకటన విషయంలో పునరాలోచన చేసి ఉపసంహరించుకుని ఈ ఏడాదే జనగణన తో పాటుగా కులగణన పూర్తి చెయ్యాలని కేంద్ర ప్రభుత్వాన్ని పొలాస నరేందర్ కోరారు.

## బుద్ధ విహార్ పై తప్పుడు సమాచారం ఇస్తే చర్యలు తప్పవు



**-త్వరలో ప్రహరీ గోడకు నిధులు విడుదల చేస్తాం..**

**-ఎంపి సురేశ్ కుమార్ షెట్కార్..**

**జహీరాబాద్, జూన్ 10 (మన వార్త):** జహీరాబాద్ మండలం బూచనెల్లి గ్రామంలో నిర్మించిన బుద్ధ విహార్ స్థలం విషయంలో తప్పుడు సమాచారం ఇస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జహీరాబాద్ ఎంపి సురేశ్ కుమార్ షెట్కార్ అన్నారు. బుద్ధ విహార్ నిర్మించిన స్థలం పరిధిలోనే కాకుండా తమ భూమిలో రెవెన్యూ అధికారులు సరిహద్దు రాళ్ళు పాతినట్లు, ఇద్దరు స్వార్ధ పరులు తప్పుడు సమాచారంతో ఎంపీకి పిర్యాదు చేశారని బుద్ధ విహార్ కమిటి సభ్యులు ఆరోపిస్తూ, ఇట్టి విషయాన్ని ఎంపి దృష్టికి తీసుకెళ్లారు. ఎంపి ఇట్టి విషయాన్ని రెవెన్యూ అధికారులను అడగగా, బుద్ధ విహార్ నిర్మించిన భూమి సర్వే నంబర్ 90 పరిధిలో తప్ప ఏ ఇతర రైతుల భూమిలో సరిహద్దు రాళ్ళు పాత లేదని, రైతులే తమ పట్టా పాసు పుస్తకంలో రికార్డుకు ఉన్న భూమి ని అధిగమించి, వారికి చెందని 90 సర్వే నంబరు భూమిని ఆక్రమించారని, పైగా రైతుల భూమిలో రాళ్ళు పాతినట్లు తప్పుడు సమాచారంతో పిర్యాదు చేశారని అధికారులు ఎంపి కి వివరణ ఇచ్చారు. భవిష్యత్తులో ఎవరైనా తప్పుడు సమాచారం ఇస్తే చర్యలు తీసుకోవలసి వస్తుందని ఎంపి హెచ్చరించారు. త్వరలో బుద్ధ విహార్ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని మర్యాద పూర్వకంగా కలిసిన జహీరాబాద్ బుద్ధిష్ట్ సొసైటి సభ్యులకు ఎంపి భరోసా ఇచ్చారు. ఎంపి ని కలిసిన వారిలో బూచనెల్లి గ్రామ మాజీ సర్పంచ్ ప్రతినిధి వెంకట్ రెడ్డి, బుద్ధిష్ట్ సొసైటి అధ్యక్షులు దశరథ్, సభ్యులు రాములు, మోగులయ్య, రాజు, మచ్చేందర్, నవీన్ కుమార్, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు బాల్ రాజ్, ఎల్గోయి బౌద్ధ విహార్ అధ్యక్షులు రామయ్య, కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి, పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, మున్సిపల్ కొ ఆప్షన్ మాజీ సభ్యులు మోయిజ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు



**చేగుంట జూన్ 10 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
చేగుంట మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి 20వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి, నేటి నుండి మూడు రోజులపాటు నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా నేడు 108 కళాశాల పూజ నిర్వహించి భాజా భజంత్రీలతో వాసవి మాత నామ స్మరణతో పటాకులు కాలుస్తూ స్థానిక హనుమాన్ దేవాలయం నుండి కన్యకా పరమేశ్వరి దేవాలయం వరకు మహిళలు ఏకరూప దుస్తులు ధరించి 108 కళాశాల తో పాటు అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా వాసవి మాత దేవాలయం వరకు తీసుకువచ్చి అభిషేకం నిర్వహించారు, అనంతరం అమ్మవారికి 108 కళాశాల తో పాటు 150 లీటర్ల వివిధ రకాల పండ్లరసాల తో తయారు చేసిన పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు, అదేవిధంగా నగరేశ్వర దేవాలయంలో శివాభిషేకం, పంచముఖ హనుమాన్ దేవాలయంలో స్వామివారికి అభిషేకాలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు తొడుపునూరి నగేష్, ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వర్ లు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ దేవాలయం అనే విధంగా దినదిన అభివృద్ధి చెందడం జరుగుతుందని నేడు దేవాలయ 20వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని, నేటి నుండి మూడు రోజులపాటు వార్షికోత్సవ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు, నేడు 108 కళాశాలతో అభిషేకం 150 లీటర్ల వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకం నిర్వహించడం జరిగిందని రేపు ఉదయం సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు సూచించారు అమ్మవారి కృపా కటాక్షాలతో ఈ ప్రాంత ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో ఉండాలని వారు కోరుకున్నట్టు తెలిపారు, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగుండాలని రైతులంతా సంతోషంగా ఉండాలని వారు అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు తోడుపునూరి నగేష్, దేవాలయ కమిటీ అధ్యక్షులు రాజేశ్వర్, ఆలయ కమిటీ సెక్రటరీ సొసైటీ డైరెక్టర్ రఘురాములు, మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ వెంకటలక్ష్మి రఘురాములు, హనుమయ్య, బాలేశం, నాగభూషణం, వీరేశం,అయిత పరంజ్యోతి, బచ్చు సుదర్శన్, తోడుపునూరి మహేష్,మంచి కట్ల వెంకటరమణ, శ్రీనివాస్, రాజు, రాఘవ, నర్సింలు,కాసం చందు, తదితరులు పాల్గొన్నారు,

## సినిమా హీరో నందమూరి బాలకృష్ణకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కోనేరు సత్యనారాయణ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. 10. జూన్ మన వార్త ప్రతినిధి)**
నేడు 65వ జన్మదినం జరుపుకుంటున్న సినిమా హీరో నందమూరి బాలకృష్ణ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అఖిల భారత బాలకృష్ణ అభిమాన సంఘ గౌరవ అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ(చిన్ని),కోనేరు సాయి ప్రకీర్త్. హైదరాబాద్ లోని బాలకృష్ణ ఇంటికి వెళ్లి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. బాలకృష్ణ ఆప్తులలో ఒకరు కోనేరు సత్యనారాయణ. కోనేరు కుటుంబంతో నందమూరి బాలకృష్ణ కి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి,గతంలో కూడా బాలకృష్ణ . కొత్తగూడెం పలు సందర్భాలలో పర్యటించడం జరిగింది. ఈ మేరకు రానోన్న రోజులలో కూడా బాలకృష్ణ కి ఆ దేవుడు సుఖ సంతోషాలతో నిండు ఆర్యోగ్య ఐశ్వర్యాలు ప్రసాదించాలని ఆ దేవుణ్ణి కోరుకున్నారు కోనేరు సత్యనారాయణ.

## ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజలకు స్వంత ఇంటి కల సాకారం అవుతుందని

**-జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కూడ్మేత విశ్వనాథ్ రావు అన్నారు.**

**జైనూర్ జూన్ 10 ( మాన వార్త )** ప్రతినిధి మండలకేంద్రంలోని సోనుపటేల్ గూడలో ఇందిరామ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో మండల అధికారులు ఎంపీడీఓ , ఎంపీఓ గార్లతో కలిసి పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్ , మరియు కాంగ్రెస్ పార్టీ జైనూర్ మండల అధ్యక్షులు అబ్దుల్ ముఖిద్ ఈ సందర్బంగా చైర్మన్ విశ్వనాథ్ రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 22వేల 500కోట్లతో 4లక్షల 50వెల ఇళ్ళు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఇందులో ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున 4 విడతలలో నేరుగా లబ్ధిదారు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు. అధికారులు గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారాని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పపాలనలో ఇప్పుడు ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పెందోర్ ప్రకాష్ , మాజీ వైస్ ఎంపీపీ అంబాజీరావు , కొట్నాక దౌలత్ , అమృత్ రావు, బాబు పఠాన్ ,గ్రామ పటేల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కాగార్ ను వెంటనే ఆపాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 10 (మనవార్త ప్రతినిధి)**
కొత్తగూడెం పట్టణంలోని బీసీ భవనం నందు ఉదయం 11 గంటలకు బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమీక్ష సమావేశం సభాధ్యక్షులు పల్లెటూరు తడికమల్ల శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పల్లె పొంగు విజయ్ కుమార్ హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎండగట్టారు కేంద్రంలో బిజెపి మతతత్వ రాజకీయాలు చేస్తూ వన్ ఇండియా వన్ నేషన్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు అడవుల నుండి ఆదివాసులను వెళ్ళగొట్టడానికి అక్కడున్నటువంటి కన్జ సంపదను కార్పొరేటర్లకు దోచిపెట్టడానికి రాజ్యాంగానికి విరుద్ధంగా ఆపరేషన్ కాగార్ పేరుతో ఆదివాసీల ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని నరమేధం సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి అనే చట్టం తీసుకవచ్చి ప్రజల భూములను లాక్కుంటున్నారని ఆరోపించారు రాష్ట్రంలో సరియైన విద్య వైద్యం ప్రజలకు అందించడంలో విఫలమయ్యారని మంచి విద్యను అందిస్తున్న గురుకులాలను గౌలిదొడ్డి లోని సోషల్ వెల్ఫేర్ గురుకులాలను సైతం చిన్నాభిన్నం చేస్తున్నారని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు విద్య అందని ద్రాక్ష లాగా నీరుగా అరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు కురిమిళ్ళ శంకర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్ భద్రాచల నియోజకవర్గ అధ్యక్షులు ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు పినపాక నియోజకవర్గం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ ది కుటుంబ పాలన..కాంగ్రెస్ ది ప్రజా పాలన



**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్స్ లో మంగళవారం రోజు 586 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ సందర్బంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేసామన్నారు. కొబ్బరికాయలు కొట్టి ఇండ్ల నిర్మాణ పనులను మొదలుపెట్టాలని లబ్దిదారులకు తెలియజేశారు. గత ప్రభుత్వంలో ఏ ఒక్కరి ఒక్క ఇల్లు కూడా ఇయ్యలేదని అన్నారు. గత 10 ఎండ్లుగా ప్రతిపక్షంలో గ్రామాలు తిరిగినప్పుడు చాలా మంది పేదలు ఇండ్లు లేక దుర్బరమైన స్థితిలో ఉండడం చూసామన్నారు..గాలి వానలకు ఇండ్లు కూలిపోతే , రేకులు లేచిపోతే పై కప్పులపై తాటిపత్రి కప్పుకొని జీవించేవారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేద వారి కష్టాలు తెలుసుకొని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చాం. ఇస్తున్నాము. ఖాళీ స్థలం ఉండి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అదేవిదంగా తెల్ల రేషన్ కార్డు దారులకు దొడ్డు బియ్యంకి బదులుగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. నాటి ముఖ్య మంత్రి కేసీఆర్ ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని ప్రజా ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వంది కుటుంబ పాలన అని కాంగ్రెస్ ప్రభుత్వంది ప్రజా పాలన అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుందని , సాగునీరు కాల్వలకు నిధులు తీసుకొచ్చామని పనులు పూర్తి చేసి రైతులకు నీరు అందిస్తామని అన్నారు. భువనగిరి నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం వేర్ హౌజ్ ను తనిఖీ చేసిన రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ సుదర్శన్ రెడ్డి




**-ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ లో గల ఈవీఎం , వేర్ హౌజ్ ను రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి , జిల్లా కలెక్టర్ హనుమంత రావు లతో కలిసి మంగళవారం రోజు పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం వేర్ హౌజ్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు , బ్యాలెట్ యూనిట్ , కంట్రోల్ యూనిట్ లు , ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సి ఈ ఓ సూచించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జల కుమారి , డి.టి సురేష్ బాబు , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు , సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# వల్లంపట్లలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం



**ఇల్లంతకుంట జూన్ 10 (మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల గ్రామంలో మంగళవారం రోజున అమ్మ మాట అంగన్ వాడి బాట కార్యక్రమం జరిగింది. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సిడిపివో ఉమారాణి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అంగన్ వాడి బాట లో భాగంగా కేంద్రాన్ని అలంకరించిన తీరుకు అధికారి సంతోషం వ్యక్తం చేశారు. మామిడి ఆకుల తోరణాలతో అంగన్ వాడి కేంద్రాన్ని సర్వాంగ సుందరంగా తయారు చేశారని కొనియాడారు. అనంతరం ఆమె పిల్లల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. తల్లిదండ్రులతో పాటు గ్రామ పెద్దలుకార్యక్రమంలో భాగ స్వాములు కావాలని కోరారు. కేంద్రములో నూతన చేరికల పిల్లలను ప్రోత్సహించాలన్నారు. చిన్న వయస్సులో పిల్లలను ప్రయివేట్ పాఠశాలకు పంపిస్తే మానసికంగా,శారీరకంగాఇబ్బందులు ఎదుర్కొంటారని సూచించారు. ప్రభుత్వం అంగన్ వాడి కేంద్రాలలో అన్ని వసతులతో పాటు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నారని తెలిపారు. పౌష్టిక ఆహారముతో పాటు ప్రతి పిల్ల వాడికి కోడి గుడ్డు గర్భవతులకు పాలు,కోడి గుడ్డు అందజేస్తున్నామని అన్నారు. పిల్లలకు అంగన్ వాడి కేంద్రాలే పునాదులు అన్నారు. అంతే కాకుండా రాబోయే రోజుల్లో ఇంకా బలవర్ధకమైన ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని సూచించారు. అంగన్ వాడి పరిసరాలను శుభ్రంగా తయారు చేయాలని,స్వంత ఇల్లు లాగ అలంకరించాలని టీచర్లకు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 10 నుండి 17 వరకు కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ చంద్రకళ,టీచర్లు దొడ్ల రేఖ,చిత్ర రేఖ,పిల్లలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వృద్ధ మహిళలను మోసగించిన ఘటనలో...




**తూప్రాన్, జూన్ 10(మన వార్తా ప్రతినిధి, పి. ఆంజనేయులు గౌడ్)**
వృద్ధ మహిళకు మాయమాటలు చెప్పి మత్తులోకి నెట్టి ఆమె వద్ద ఉన్న బంగారు, వెండి ఆభరణాలను దోపిడీ చేసిన జంట ను మనోహరబాద్ పోలీసులు వల పన్ని పట్టుకున్నారు. తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ వివరాల ప్రకారం వెల్దుర్తి మండలం కోప్పులపల్లికి చెందిన బాదనపురం పెంటయ్య, శివంపేట మండలం వట్టూరుకు చెందిన పాంబండ వరలక్ష్మి లు గత మూడేళ్లుగా సహజీవనం చేస్తున్నారు. నిందితుడు పెంటయ్య ఆన్లైన్ గేములకు బానిసై ఆర్థిక సమస్యలు, అప్పుల భారం, చెడు అలవాట్ల కారణంగా దొంగతనాలకు అలవాటు పడ్డారు. నేరాలకు రెండవ నిందితురాలు వరలక్ష్మి సహకరిస్తుందని డిఎస్పి తెలిపారు. ఈనెల 7న వేసుకున్న పథకం ప్రకారం నిందితులు ఇద్దరూ తుప్రాన్ నుండి బయలుదేరి తగిన అవకాశం కోసం ఎదురు చూస్తుండగా, గజ్వేల్ బస్ స్టాండ్ కి ఒంటరిగా వచ్చిన వృద్ధ మహిళను చూసి ఆమెను టార్గెట్ చేశారు. మాయ మాటలతో నమ్మకం కలిగించి మృతురాలు వెళ్లే గమ్య స్థానమైన గౌరారం వద్ద వదిలివేస్తామని చెప్పి పరికిబండ గ్రామ శివారులోని కాత్యాయిని గుడి వద్దకు తీసుకెళ్లి మత్తు మందుతో స్పృహ కోల్పోయేలా చేశారు. మధ్యలో లేచిన వృద్ధురాలిని చంపుతామని బెదిరించి, బలవంతంగా ఆమె మెడలోని బంగారు నల్లపూసల తాడు, చెవికమ్మలు మరియు వెండి కాళ్లకడియాలను దొంగిలించి పరారయ్యారు. కిలాడి జంట దొంగిలించిన ఆభరణాలను అమ్మడానికి వెళు తుండగా మంగళవారం ఉదయం దండుపల్లి వద్ద విజిబుల్ పోలిసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీ చేస్తుండగా వీరు పట్టుబడ్డారు. అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించారు. నిందితుల నుండి బంగారు నల్లపూసలతాడు (సుమారు 1 తులం)బంగారు చెవికమ్మలు సుమార్చు తులం)వెండి కాళ్లకడియాలు (సుమారు 50 తులాలు)దొంగిలించిన బజాజ్ పల్సర్ బైక్ (నకిలీ నంబర్ ప్లేట్ తో) నేరానికి ఉపయోగించిన రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు. అతితక్కువ సమయంలో కేసును చేదించిన తూప్రాన్ సిఐ రంగ కృష్ణ, మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్, కానిస్టేబుల్స్ గోవర్ధన్ రావు, బిక్షపతి, రాధాకృష్ణన్ ను డీఎస్పీ అభినందించారు. మెదక్ జిల్లా పోలీసుల హెచ్చరిక: పౌరులు అపరిచితులపై నమ్మకాన్ని పెట్టవద్దని, ముఖ్యంగా వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తుల గురించి పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# భవిష్యత్తు భారతీయ జనతా పార్టీదే



**-స్థానిక సమరానికి బిజేపి శ్రేణులు సిద్ధం కావాలి..**

**-మండల స్థాయి కార్యశాలలో జిల్లా కార్యదర్శి నరసింహ రాజు...**

**శంకరపట్నం:జూన్10(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
భవిష్యత్తు భారతీయ జనతా పార్టీ దేనాని,స్థానిక సమరానికి బీజేపీ శ్రేణులు సిద్ధం కావాలని బీజేపీ జిల్లా కార్యదర్శి నరసింహరాజు అన్నారు. శంకరపట్నం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో బూత్ స్థాయి అధ్యక్ష,కార్యదర్శులకు నిర్వహించిన మండల స్థాయి కార్యశాలలో బిజెపి జెండావిష్కరణ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు..దేశంలో మోడీ పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా బిజెపి పార్టీని ప్రజలు కోరుకుంటున్నారని,రాబోయే స్థానిక ఎన్నికలలో బిజెపికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. దానికోసం ఇప్పటినుండే కార్యకర్తలు సన్నద్ధం కావాలని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలపై ఉద్యమించేందుకు సిద్ధమవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మోడీ పాలన 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ప్రతి బూతులో 11 మొక్కలు నాటాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య,ఎనకొండ నగేశ్వర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి నరసింహ రాజు,నాయకులు దొంగల రాములు,జంగ జైపాల్ దాసారపు నరేందర్,కొయ్యడ అశోక్ యాదవ్,రాసమల్ల శ్రీనివాస్,వివిధ మోర్చాల అధ్యక్షులు,మందడి జగ్గారెడ్డి,గౌరవేణి శ్రీనివాస్,బిజిలి సారయ్య, బొడిగె నరేష్ అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు,బూత్ ప్రధాన కార్యదర్శులు,శక్తికేంద్ర ఇంచార్జులు,పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆపరేషన్ కాగార్ ను వెంటనే ఆపాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 10 (మనవార్త ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకొత్తగూడెం పట్టణంలోని బీసీ భవనం నందు ఉదయం 11 గంటలకు బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమీక్ష సమావేశం సభాధ్యక్షులు పల్లెటూరు తడికమల్ల శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పల్లె పొంగు విజయ్ కుమార్ హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎండగట్టారు కేంద్రంలో బిజెపి మతతత్వ రాజకీయాలు చేస్తూ వన్ ఇండియా వన్ నేషన్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు అడవుల నుండి ఆదివాసులను వెళ్ళగొట్టడానికి అక్కడున్నటువంటి కన్జ సంపదను కార్పొరేటర్లకు దోచిపెట్టడానికి రాజ్యాంగానికి విరుద్ధంగా ఆపరేషన్ కాగార్ పేరుతో ఆదివాసీల ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని నరమేధం సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి అనే చట్టం తీసుకవచ్చి ప్రజల భూములను లాక్కుంటున్నారని ఆరోపించారు రాష్ట్రంలో సరియైన విద్య వైద్యం ప్రజలకు అందించడంలో విఫలమయ్యారని మంచి విద్యను అందిస్తున్న గురుకులాలను గౌలిదొడ్డి లోని సోషల్ వెల్ఫేర్ గురుకులాలను సైతం చిన్నాభిన్నం చేస్తున్నారని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు విద్య అందని ద్రాక్ష లాగానీరుగాఅరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు కురిమిళ్ళ శంకర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్ భద్రాచల నియోజకవర్గ అధ్యక్షులు.ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు పినపాక నియోజకవర్గం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి జన్మదిన వేడుకలు



**శంకరపట్నం:జూన్10(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొపగోని బస్వయ్య గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరై కేకు కోసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకలకు మొక్కలు నాటాలి..



**– హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే సమ్మయ్య..**

**జమ్మికుంట/హుజురాబాద్, జూన్ 10( మన వార్త ప్రతినిధి):** ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు వేడుకలకు మొక్కలు నాటాలనీ, దీంతో పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన జీవితం ఏర్పడుతుందని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే సమ్మయ్య పేర్కొన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని బుడగ జంగాల కాలనీ అంగన్వాడీ టీచర్, సామాజిక కార్యకర్త కోటోజు జ్యోతిరాణి కుమారుడు సాయికిరిటి జన్మదినం సందర్భంగా హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ సమ్మయ్య ఆధ్వర్యంలో మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, వార్డ్ అధికారులు నూనే రమేష్, రొడ్డ సురేష్, అందే రవీందర్, వెంకటరమణ, రజిత, నాగమణి, అనుషలు పలు రకాల ఔషధ మొక్కలను మున్సిపల్ ఆవరణంలో నాటడం జరిగింది. ఎవరైనా జన్మదిన, వివాహ వేడుకలకు కేకులు కట్ చేసి డబ్బులు దుబారా చేస్తే బధలు ఆరోగ్యాన్ని ఇచ్చే ప్రజాసంక్షేమాన్ని ఆశించి విరివిగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలి అన్నారు. జ్యోతి రాణి గత 20 ఏళ్లుగా తమ పిల్లల పుట్టినరోజుకు మొక్కలు నాటడం సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం ఆనవాయితీగా రావడం అభినందనీయమన్నారు. మరియు విద్యార్థిని విద్యార్థులు చదువుకోవడానికి వీలుగా జ్యోతి రాణి సుమారు రూ,10,000 విలువ గల పోటీ పరీక్షల పుస్తకాలను హుజురాబాద్ గ్రంథాలయానికి అందజేయడం జరిగిందనీ, ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టేందుకు ఆమెను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మండల యాదగిరి, సీనియర్ పాత్రికేయులు ఆనుమాస రాజేందర్, పరాంకుశం కిరణ్ కుమార్, గడ్డం హర్షవర్ధన్, చిలుకమారి సత్యరాజు, కె శ్రీధర్, సబ్బని వెంకటేష్, భాషబోయిన రాజు,ఆయుర్వేద వైద్యుడు సుధాకర్, అంగన్వాడీ టీచర్లు సుకన్య, సబిత, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం





**ఇల్లంతకుంట జూన్ 10 (మన వార్త ప్రతినిధి):** కాళేశ్వరం నీళ్లతో లక్షల ఎకరాలకు సాగు నీళ్లు ఇచ్చినందుకా కేసీఆర్ కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇచ్చిందా అని జడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు అన్నారు. మధ్యమానేరు ప్రాజెక్టుపై బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లె నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రోజున రైతులతో కలిసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సమఖ్య రాష్ట్రంలో సాగు నీళ్లు లేక భూములను పడావు పెట్టి బ్రతుకు దెరువు కోసం ముంబాయి,భీవండి,గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన రైతులు..తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై కేసీఆర్ సీఎం అయ్యాక కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మాణం చేసి లక్షలాది ఎకరాల భీడుభూములకు సాగునీరు ఇచ్చి వలసలు వాపస్ చేసిన దేవుడు కేసీఆర్ అని అన్నారు. కక్షగట్టి కేసీఆర్ ప్రతిష్టనుదిగజార్చాలని కుటిల నీతితో కుటిల బుద్ధితో రేవంత్ రెడ్డి కమీషన్ల పేరిట నోటీసులు పంపిస్తూ అమితానందం,రాక్షసానందంపొందుతున్నాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సేస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు రోండ్ల తిరుపతి రెడ్డి,మాజీ సర్పంచులు ఉడతల వెంకన్న,కేవిఎన్ రెడ్డి,సిద్ధం శ్రీనివాస్,కమటము రాములు,మధు,ముస్కు మల్లయ్య, తుటి పరశురాములు,మాజీ ఎంపీటీసీలు గొట్టిపర్తి పరశురాములు గౌడ్,సావనపల్లి అనిల్ కుమార్,పట్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం స్ట్రాంగ్ రూములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ జూన్10(మనవార్త ప్రతినిధి):వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో పటిష్ట భద్రత పర్యవేక్షణలో ఉన్న ఈవీఎం స్ట్రాంగ్ రూములను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య,అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డితో కలిసి మంగళవారం తనిఖీ నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా స్ట్రాంగ్ రూములలో భద్రపరచిన ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధులు,అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వాటి వివరాలు,రికార్డుల నిర్వహణ గురించి ఎన్నికల విభాగం అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల విభాగం అధికారులు ప్రసాదరావు,ఇతర అధికారులతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇవి శ్రీనివాసరావు,రజనీకాంత్, శ్యాంసుందర్,లక్ష్మణ్,ఎండి. నేహాల్,సయ్యద్ ఫైజుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## పొద్దు తిరుగుడు పంట డబ్బులు వేయించండి సారూ



**నిజాంపేట జూన్ 10 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
నిజాంపేటమండల కేంద్రంతో పాటు నందిగామ,చల్మెడ,కల్వకుంట, గ్రామాలలోని రైతులకు సంబంధించి పొద్దు తిరుగుడు పంటను2 నెలల క్రితం తొగుట అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలో విక్రయించారు. పొద్దుతిరుగుడు పంటకు సంబంధించి రైతులు కాంటా చేసి రెండు నెలలు అవుతున్న రైతు ఖాతాలో డబ్బులు జమకాలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రైతుల ఖాతాలో పంట డబ్బులు జమ అయ్యేలా చూడాలని రైతులు వేడుకుంటున్నారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లి జన్మదిన సందర్భంగా భారీ కటౌట్ కు పాలాభిషేకం




**ఇల్లంతకుంట జూన్ 10 (మన వార్తా ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రోజున మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు,ఆరోగ్య ప్రధాత డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వారి జన్మదిన వేడుకలను అన్ని గ్రామల్లో జరిపి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో పూజలు,అర్చనలు చేసి,మజీద్ లో ప్రార్థనలు చేసి,మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి కవ్వంపల్లి భారీ కటౌట్ కి పాలాభిషేకం చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ జన్మదిన వేడుకల్లో పలు గ్రామా శాఖల అధ్యక్షులు,మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీ లు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మరియు సభ్యులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,యువజన సంఘాల నాయకులు,కవ్వంపల్లి వారి అభిమానులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలు...



**నిజాంపేట,జూన్10,(మన వార్త ప్రతినిధి నరేందర్)** మండల వ్యాప్తంగా మంగళవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠా రెడ్డి తిరుపతిరెడ్డి, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని స్థానికశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో తిరుపతిరెడ్డి, పేరు మీద అర్చన పూజలు చేపట్టి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనహృదయనేత కంఠారెడ్డి, తిరుపతి రెడ్డి, జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గంలో కార్యకర్త కుటుంబాలకు అండగా నిలుస్తూ పార్టీ నీ బలోపేతానికి కృషి చేస్తున్న తిరుపతి రెడ్డికి ఆ ఎల్లమ్మ తల్లి దయతో అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలని నియోజకవర్గ ప్రజలకు మరెన్నో సేవా కార్యక్రమాలను అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అధ్యక్షులుచల్మెటి నాగరాజు, దుర్గయ్య,కనకరాజు,సుభాష్ నాయక్,యూత్ మండల అధ్యక్షుడుమావురం రాజు,మాజీ సర్పంచ్లు సంగు స్వామి,అరుణ్ కుమార్,నారా గౌడ్,మాజీ ఎంపిటిసిలు చింతల స్వామి,వెంకట స్వామి,ఆకుల మహేష్,నాయకులు రాములుగౌడ్,బాల్రెడ్డి, మావురం వినయ్, లక్ష్మీనారాయణ,మహేష్ రెడ్డి శెట్టి రవీందర్, బజార్ చిన్న తిరుమల గౌడ్,ఎల్లంయాదవ్, నగేష్,సూర రాములు, శివ,రాజునాయక్, మోహన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా జిల్లా సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నికలు...

**–జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా కందుకూరి రేణుక...**
**–కార్యదర్శిగా రచ్చ పల్లవి, కోశాధికారిగా కొలుకుల పల్లి అలివేలు ఎన్నిక...**



**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి:** మంగళవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లాలో జిల్లా సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి సెర్ప్ నుండి గిరిజా కళ్యాణి మేడం పరిశీలకులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నాగిరెడ్డి , జిల్లా ఐబీ డిపిఎం శ్రీనివాస్ , ఫామ్ డిపిఎం ఆనంద్ , జిల్లా ఐబీ ఏపీఎం పాశికంటి మల్లేశం , నాన్ పామ్ ఏపీఎం రమణ , జాబ్స్ ఏపీఎం కె.పి రాజు , సిబిఓ ఆడిటర్లు బాలరాజు , మాధవి , స్త్రీనిధి ఆర్ ఎం రామకృష్ణ మరియు జిల్లాలోని 17 మండలాల నూతన అధ్యక్షురాళ్ళు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా గుండాల మండల సమైక్య అధ్యక్షురాలు కందుకూరి రేణుక , కార్యదర్శిగా ఆత్మకూరు మండల సమాఖ్య అధ్యక్షురాలు రచ్చ పల్లవి , కోశాధికారిగా చౌటుప్పల్ మండల సమాఖ్య అధ్యక్షురాలు కొలుకులపల్లి అలివేలు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలు విజయవంతంగా ముగించాయని జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి తెలిపారు.

# ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధికి కృషి



**–వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య...**

**హనుమకొండ జూన్10(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆసుపత్రి ఆవరణలో నిర్మాణంలో ఉన్న రోగుల సహాయకుల భవనం, బ్లడ్ బ్యాంక్ ప్రధాన గేట్ పక్కన ఉన్న ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలు,జిల్లా కలెక్టర్ ప్రసూతి ఆసుపత్రిలో ఓపి సేవలను, స్కానింగ్ రూమ్,ప్రసవానంతర వార్డు లను పరిశీలించారు. ప్రసవానంతర వార్డు లోని బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రిలోని సెమినార్ హాల్ లో నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశంలో ఆసుపత్రిలో ప్రస్తుతం ఉన్న పేషంట్ బెడ్ల సంఖ్య,రోజుకు ఓపీ సేవలకు వస్తున్న వారి సంఖ్య, ఇప్పుడున్న వసతులు, వైద్యులు, సిబ్బంది, ఆసుపత్రి నిర్వహణకు వస్తున్న బడ్జెట్,తదితర వివరాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి ఎంపీ,ఎమ్మెల్యేలు, కలెక్టర్, కమిటీ సభ్యులకు తెలియజేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రసూతి ఆస్పత్రి అభివృద్ధి,మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. వైద్య సేవల నిమిత్తం ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు,బాలింతల సంఖ్య ఎక్కువగా ఉంటున్నందున ఆస్పత్రి నిర్వహణ బాగుండాలని అన్నారు. ఆసుపత్రిలో తాగునీరు,పారిశుధ్య నిర్వహణ బాగుండాలన్నారు. ఆస్పత్రిలో గర్భిణులు,బాలింతలు, నవజాత శిశువులకు వైద్య సేవలు అందించే విధంగా ఒక పాథాలజిస్ట్ అందుబాటులో ఉండే విధంగా కేటాయించాలన్నారు. ఆసుపత్రిలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. నియోనాటల్ విభాగం ఉన్నందున అందుకు సరిపోను మందులు,వైద్య ఉపకరణాలు ఉండాలన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి కావాల్సిన ప్రతిపాదనలు తమకు అందించినట్లయితే ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఆసుపత్రిలో మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. అ గ్రామాలలో ఆశా కార్యకర్తల ద్వారా ప్రసూతి సేవలు పొందేవిధంగా వైద్యాధికారులు కృషి చేయాలన్నారు. ఆసుపత్రి బడ్జెట్, అభివృద్ధి, మౌలిక వసతుల గురించి సంబంధిత అధికారులతో ఎంపీ,ఎమ్మెల్యేలు, కలెక్టర్ చర్చించి పలు సలహాలు, సూచనలు చేశారు. సమీక్షా సమావేశం అనంతరం మీడియాతో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి,వసతులు,బడ్జెట్, వైద్యులు సిబ్బంది,తదితర అంశాలను సమీక్షా సమావేశంలో చర్చించినట్లు పేర్కొన్నారు. ఇంకా ఆసుపత్రి కి కావాల్సిన మౌలిక వసతుల గురించి ప్రతిపాదనలు రిపోర్ట్ ఇచ్చారని తెలిపారు. వారం పదిరోజుల్లోవైద్య ఆరోగ్య శాఖ మంత్రి రానున్నారని అన్నారు. ఆసుపత్రి కి సంబంధించిన వివరాలతో ఎమ్మెల్యే లతో కలిసి ముందుగా వైద్య ఆరోగ్య మంత్రి ని,ఆ తదుపరి సీఎం దృష్టి కి తీసుకెళ్లి ఆసుపత్రి అభివృద్ధి కి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశం 2009లో జరిగిందని, ఇప్పుడు 16 ఏళ్ల తరువాత మళ్ళీ అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు. అభివృద్ధి కి కట్టుబడి ఉన్నామనడానికి ఇదొక నిదర్శనం అని అన్నారు. సమీక్షా సమావేశంలో చర్చించిన అంశాల ఫలితాలను త్వరలోనే చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ లక్ష్మి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య,కెఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ రాంకుమార్ రెడ్డి,ఇతర వైద్యాధికారులు, అధికారులు, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో కురుమ గోళ్ళలకు తీవ్ర అన్యాయం..

**-కాంగ్రెస్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి మంత్రి పదవి ఇవ్వాలి...**



**జమ్మికుంట, జూన్ 10( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీఠం వేస్తున్నాం అని చెప్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పడానికి తప్ప బీసీలకు మాత్రం ఎటువంటి న్యాయం చేయడం లేదనడానికి నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణలో కురుమ గొల్లలకు మంత్రి పదవి కేటాయించకపోవడమే కారణం అని కురుమ గొల్ల గొర్రెల పెంపకం దారుల సహకార సంగం సెక్రెటరీ కొమ్ము నరేష్ ఒక ప్రకటనలో ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగినటువంటి రెండవ బీసీ సామాజిక వర్గం కురుమగోల్ల కులం అలాంటి కులానికి మంత్రి పదవి ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వంనికి సిగ్గుచేటు అని అన్నారు.నాడు తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సమితి కెసిఆర్ అధికారంలో ఉన్న సమయంలో కురుమలకు, గొల్లలకు మంత్రి పదవి ఇచ్చి గొర్లను యూనిట్లుగా కేటాయించి ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది అలాంటి కుర్మలకు విడుతలవారీగా రావాల్సిన గొర్ల యూనిట్ల స్కీముని ఇవ్వకపోవడమే కాకుండా ఈరోజు మంత్రి పదవి కేటాయించకపోవడం కూడా కురుమలపై గొల్లలపై ఈ ప్రభుత్వానికి కక్షపూరితమైనటువంటి ఓరవడిగా అని చెప్పవచ్చని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి వెంటనే మంత్రివర్గ విస్తరణలోకి తీసుకొని మంత్రి పదవి కేటాయించాలని డిమాండ్ చేశారు .లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా కురుమగుళ్ల బిడ్డలు ఏకమై రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో కురుమ గొల్లబిడ్డల కులం ద్వారా నిరసనలు కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జింకిరి రమేష్, తనుగుల రాకేష్, నీలం సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోవాలి

**-ప్రజా వేదిక రాష్ట్ర కన్వీనర్ డా. తిరుణహరి శేషు...**



**హనుమకొండ జూన్10(మనవార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఫ్రీ బస్ సౌకర్యం కల్పించడం వలన ఆర్థికంగా నష్టపోతున్న ఆటో కార్మికులను ఆదుకోవాలని ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు లేఖ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసినారు. మంగళవారం సుబేదారిలో జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ మహాలక్ష్మి గ్యారంటీలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ టి సి బస్సులలో మహిళలకి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వలన రాష్ట్రంలోని ఎనిమిది లక్షల మంది ఆటో కార్మికులకి ఆర్థికంగా నష్టం జరుగుతుంది కాబట్టి మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా ఆటో కార్మికులకి సంవత్సరానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం కాకుండా 15000 రూపాయల ఆర్థిక సహాయం అందించడంతో పాటు ఆటో కార్మికుల సంక్షేమానికి ఆటో సంక్షేమ బోర్డు లేదా ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేయాకానీ అలాగే ఇందిరమ్మ ఇళ్ల లాంటి సంక్షేమ పథకంలో ఆటో కార్మికులకు 10 శాతం ఇళ్లను కేటాయించాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేసినారు.ఈ కార్యక్రమంలో ప్రజా వేదిక నాయకులు నూతన కంటి ఆనందం ఎర్ర బొజ్జు రమేష్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12న జిల్లాలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన



**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఈ నెల 12 వ తేదీన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణ దేవ్ వర్మ పోచంపల్లి పర్యటనకు విచ్చేస్తున్నందున అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆదేశించారు.మంగళవారం రోజు జూమ్ మీటింగ్ ద్వారా వివిధ శాఖల అధికారులతో గవర్నర్ పోచంపల్లి కి రానున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ , పోలీస్ , చేనేత జౌళి శాఖ , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ , జిల్లా ఉద్యాన శాఖ , డి. ఎం సివిల్ సప్లైస్ , జిల్లా వైద్య శాఖ , జిల్లా ఫైర్ ఆఫీసర్ , జిల్లా పౌర సంబంధాల శాఖ , జిల్లా అటవీ శాఖ , ఫుడ్ సేఫ్టీ , జిల్లా పౌర సరఫరాల శాఖ , పోలీస్ , మున్సిపల్ కమిషనర్ పోచంపల్లి తదితర శాఖల ఏర్పాట్ల పై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు సంపూర్ణ సమన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా సకాలంలో పూర్తి చేయాలన్నారు. హ్యాండ్ లూం టెక్స్ టైల్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. భద్రత ఏర్పాట్లు , శాంతి భద్రతలు , పూర్తి స్థాయిలో చేయాలని పోలీస్ శాఖ అధికారులను , అగ్నిమాపక పరికరాల సేవలను అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖను , అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖను , శానిటేషన్ చేయించాలని , సంబంధిత శాఖల ఏర్పాట్ల పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.జూమ్ మీటింగ్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 10 (మన వార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఐసిడిఎస్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రామా టాకీస్ ఫోర్త్ అంగన్వాడి సెంటర్లో నెహ్రూ బస్తి 28 వా వార్డ్ అమ్మ మాట అంగన్వాడి బాట ప్రైవేటు బడులు వద్దు అంగన్వాడీలు ముద్దు ఆటపాటల విద్య అంగన్వాడి విద్య అమ్మఒడి అంగన్వాడి అంగన్వాడి బడిబాట ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు కిషోర్ బాలికలు పిల్లలు అంగన్వాడీ టీచర్స్ ఎల్ కళావతి కె.రాజేశ్వరి ప్రవీణ ఆయాలు గంగ నాగ లక్ష్మి పాల్గొన్నారు

## నస్కల్ లో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించిన రెవెన్యూ అధికారులు



**నిజాంపేట జూన్ 10 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో మంగళవారం భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ ప్రారంభించారు,భూ సమస్యలు ఉన్న రైతులు తమ ఆర్జీలను రెవెన్యూ సిబ్బందికి అందజేశారు,ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం గ్రామాల్లో భూభారత రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని. ఈ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఈ నెల12 తారీకు వరకు మండలంలోని ఆయా గ్రామాలలో కొనసాగుతుందని భూ సమస్యలు ఉన్నటువంటి రైతులు భూభారతి రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ,ఆర్ ఐ ప్రీతీ,ఇమాద్,సీనియర్ అసిస్టెంట్ రమేష్,జూనియర్ అసిస్టెంట్ రమేష్, రాములు,ఆపరేటర్లు రాజు,కరుణాకర్,కళ్యాణ్, నర్సింలు, కాంగ్రెస్ నాయకులుమాజీ ఎంపీపీ సిద్ధిరాములు,గుమ్మల అజయ్,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## మగ్గం వర్క్ లో యువతులకు ఉచిత శిక్షణ

**హసన్ పర్తి జూన్ 10(మనవార్త ప్రతినిధి):** భారతీయ స్టేట్ బ్యాంక్, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ నేతృత్వంలో గ్రామీణ యువతులకు మగ్గం వర్క్ లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ బాసరవి తెలిపారు. ఉమ్మడి జిల్లా నుండి ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల13 లోపు హసన్ పర్తి సాంస్కృతి విహార్ లోని ఉపాది శిక్షణ సంస్థలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.వయసు 45 లోపు ఉండి,తెల్ల రేషన్ కార్డు తోపాటు చదవడం,రాయడం వచ్చి ఉండాలని పేర్కొన్నారు.శిక్షణ కాలంలో ఉచిత భోజనం,వసతి సదుపాయం కల్పిస్తామనితెలిపారు. శిక్షణ అనంతరం అభ్యర్థులకు సర్టిఫికెట్ లు ప్రదానం చేస్తామని పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం విద్య




**శంకరపట్నం:జూన్10 (మనవార్త ప్రతినిధి సంతోష్)**

ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం విద్య బోధిస్తున్నామని ఎంఈఓ లక్ష్మీనారాయణ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యావాహిని వాహనం ప్రారంభించి శంకరపట్నం మండలంలోని మొలంగూర్,రాజాపూర్,కాచాపూర్, గద్దపాక,ముత్తారం,గ్రామాలలో మంగళవారం పర్యటించారు.గ్రామస్తులకు ప్రభుత్వ పాఠశాల యొక్క ప్రగతి గూర్చి వివరించారు.విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్చి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,సీఆర్పీలు కొమురయ్య,మహేష్,మంగ రజిత,కంప్యూటర్ ఆపరేటర్ కుమార్,ఎంఐఎస్ కోఆర్డినేటర్ వెంకటేష్,అంగన్వాడీ టీచర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భూభారతి సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలి



**హనుమకొండ జూన్ 10(మనవార్త ప్రతినిధి):** జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆర్డీవోలు, తహసీల్దార్లను ఆదేశించారు.హనుమకొండ జిల్లాలోని మండలాల్లో జరుగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ,వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై ఆర్డీవోలు, తహసీల్దార్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రతి దరఖాస్తు ను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు.రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అప్లికేషన్లను భూభారతి పోర్టల్ లో ఆన్లైన్ చేయాలన్నారు.వచ్చిన సాదా బైనామా అప్లికేషన్లను విచారించి సిద్ధంగా ఉంచాలన్నారు. భూభారతి సదస్సులలో వచ్చిన అప్లికేషన్లను పరిష్కరించే చర్యల్లో భాగంగా తగినంత సిబ్బందిని కేటాయించాలన్నారు.ప్రతి అప్లికేషన్ను భద్రంగా భద్రపరచాలన్నారు.అప్లికేషన్ తో పాటు దరఖాస్తుదారులు సమర్పించిన ఆధారాలను సరిచూసుకొని పరిష్కారానికి తదుపరి చర్యల నిమిత్తం పంపించాలన్నారు.వచ్చిన దరఖాస్తులలో కేటగిరీలుగా విభజించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి,భూమి కొలతలు శాఖ ఏడీ శ్రీనివాసులు, హనుమకొండ,పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు అయిత నాగయ్య వర్ధంతి సందర్భంగా అన్నదానం



**గజ్వేల్ జూన్ 10( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద మంగళవారం కీర్తిశేషులు అయిత నాగయ్య తృతీయ వర్ధంతి సందర్భంగా అయిత సత్యనారాయణ పుష్పలత వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని,అన్నిదానాలకన్న అన్నదానం మిన్న అని ఈ రోజు ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ పట్టణ ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి, ఆర్యవైశ్య నాయకులు ఉప్పల కృష్ణమూర్తి,కైలాస ప్రశాంత్, ఉమేష్, సంతోష్, సిద్ధేశ్వర్, అయిత సత్యనారాయణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి పదవి ఆది శ్రీనివాస్ కి ఇవ్వాలని మునురు కాపు సంఘం డిమాండ్



**గంభీరావుపేట జూన్ 10 మన వార్త ప్రతినిధి.**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీ సామాజిక వర్గంలో అతిపెద్ద సామాజిక వర్గం మున్నూరు కాపు సామాజిక వర్గం అలాంటి సామాజిక వర్గం నుండి ఎన్నికైనటువంటి ఏకైక శాసనసభ్యులు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆది శ్రీనివాస్ కి మంత్రి పదవి ఇవ్వకపోవడం చాలా బాధాకరం అని గంభీరావుపేట మండల మున్నూరు కాపు సంఘాల ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగినది ఈ సమావేశంలో గంట అశోక్ మాట్లాడుతూ మున్నూరు కాపు సామాజిక వర్గంలో గెలుపొందిన శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి మంత్రి పదవి ఇవ్వకపోవడం చాలా బాధాకరమైన విషయమని ఇంత పెద్ద సామాజిక వర్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించడం సరైన విధానం కాదని తక్షణమే ఆది శ్రీనివాస్ కి మంత్రి పదవి ఇవ్వాలని లేనియెడల మున్నూరు కాపు కుల బంధువులు ఏకమై మున్నూరు కాపుల సత్తా ఏంటో తెలియజేస్తామని సందర్భంగా తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘాల నాయకులు సిరిపురం రవి బోయన్న శ్రీనివాస్ గంట శ్రీనివాస్ పెద్దిరాజు పల్లె శ్రీనివాస్ సిరిపురం అంజయ్య పల్లె బాలయ్య గంధడపు రమేష్ శ్రీనివాస్ పెనిం రాజు బయన్న రాజు శ్రావణ్ రాజం అడువయ్య బాలయ్య వేశాల రామచంద్రం రమేష్ అజయ్ పొన్నాల తిరుపతి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# భారతీయ జనతా పార్టీ పరామర్శ



**గంభీరావుపేట జూన్ 10 మన వార్త ప్రతినిధి.**
గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో బూత్ అధ్యక్షులు సత్యనారాయణ కి తండ్రి మొన్నటి రోజున పరమపదించారు నేడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు వారి వెంట మండల అధ్యక్షుడు కోడె రమేష్ జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ ఎల్లారెడ్డిపేట మాజీ మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతిరెడ్డి మరియు బీజేవైఎం మండల అధ్యక్షులు నామాపూర్ విగ్నేష్ గౌడ్ సీనియర్ నాయకులు డాక్టర్ సత్యనారాయణ కొంపల్లి రాజేందర్ బూతు అధ్యక్షులు రవీందర్ భాష వేణి రవీందర్ కొమిరిశెట్టి రాజు రంగు దేవరాజు ప్యాల్య నాయక్ దండవేణి నర్సింలు రేపాక రాజు నరేష్ గజ సింగవరం దండ వేణి హరీష్ మెట్టు నవీన్ శ్రీకాంత్ కొంపల్లి రాజేందర్ సత్యనారాయణ మరియు బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు.

## పల్లెధవాఖాన వైద్య అధికారిని జ్ఞానస ఆధ్వర్యంలోవైద్య శిబిరం



**వాజేడు జూన్ 10 మనవార్త**
వర్షాకాలంలో జ్వరం, దగ్గు,జలుబు,నొప్పులు పలు రకాల ఆరోగ్య సమస్యలతో ప్రజలు ఇంటిలో ఇబ్బంది పడుతుంటారని రోగులకు వారి గ్రామంలోనే వైద్యం ఉద్దేశంతో బొమ్మనాపెల్లి, ఎడిజర్లపెల్లి గ్రామాలలో ప్రగళ్లపెల్లి పల్లె ధవాఖాన వైద్య అధికారిని జ్ఞానస ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మలేరియా,రక్తపూత సేకరణ,ఆర్డిటి పరీక్షలు బాలింతలకు,రక్తపోటు , మధుమేహం,అనేక ఆరోగ్య సమస్యలతో ఉన్న వారికీ పరీక్షించి మందులు అందజేయడం జరిగింది. 69 గర్భవతులు, మధుమేహం 16, రక్తపోటు 8, మిగతావారు రకరకాల సమస్యలతో ఉన్న వారు మందులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్స్ వాళ్ళు వెంకటరమణ,కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, కన్యాకుమారి, మానస,గోపమ్మ, కౌసల్య, సుశీల,రోగులు పాల్గొన్నారు.

# ఎంఆర్పిఎస్ సమావేశం...




**వాజేడు జూన్ 10 మనవార్త**
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వాజేడు మండలం అధ్యక్షులు చేన్నం స్వామి మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథులుగా ములుగు జిల్లా ఇన్చార్జి లు చాతాళ్ళ రమేష్ మాదిగ,తడుగుల విజయ మాదిగ హాజరై ఎస్సీ వర్గీకరణ ఉద్యమ చరిత్రను వివరించి ఎంఆర్పి ఎస్ ఉద్యమం ఎస్సీ ,ఎస్టి ,బీసీ మైనారిటీ వర్గాల ప్రజలకు సాధించి పెట్టిన సంక్షేమ పథకాలను సమాజానికి చేసిన సేవలను వివరించి జులై 07 న ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుక సందర్భంగా జెండా ఆవిష్కరణను అన్ని వర్గాల ప్రజలతో ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి ములుగు జిల్లా అధ్యక్షులు ములుగు మండల ఇంచార్జ్ మడిపల్లి శ్యామ్ మాదిగ,ఎంఆర్పిఎస్ మండల సీనియర్ నాయకులు లేగల రవి మాదిగ,చేన్నం ఆదినారాయణ మాదిగ,కీసరి రాజు మాదిగ,మాడుల జ్యోతి, ప్రసాద్ మాదిగ,లేగల నాగేశ్వరరావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమం




**ములుగు జూన్ 10 మనవార్త**
ఏటూరునాగారం మండలం శంకరాజ్పల్లి గ్రామంలో ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డి. సంజీవరావు జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో ఉద్యాన పంటల సాగు అంతర్ పంటల మిశ్రమ పంటల సాగు ఆవశ్యకత ఆయిల్ పామ్ తోటలకు రాయితీ వివరాలు పోడుపట్టాలు కలిగిన ఎస్టీ రైతులకు ఇందిర సౌర గిరి జలవికాసం పథకం దాని రాయితీ గురించి తెలియజేయడం జరిగినది. ఆయిల్ పామ్ ఎకరానికి రాయితీ మొక్కలపై రూపాయలు 11,500 రూపాయలు అంతర్ పంటలకు యాజమాన్యంపై 16,800 రూపాయలు నాలుగు సంవత్సరాలకు, చిందు సేద్య పరికరాలపై రూపాయలు 22,518 రూపాయలు మొత్తంగా ఎకరానికి 50,918 రూపాయలు రాయితీ ఈ ప్రభుత్వం అందిస్తుంది. డ్రిప్ పై రాయితీ ఎస్పీ, ఎస్టీ రైతులకు 100 శాతం చిన్న సన్నకారు రైతులకు 90 శాతం ఇతర రైతులకు 80 శాతం ఉంటుంది. సమగ్ర ఉద్యాన పంటల అభివృద్ధి పథకంలో మామిడి అరటి బొప్పాయి, జామ, డ్రాగన్ ఫ్రూట్ పంటలకు 50 శాతం రాయితీ పందిళ్ళపై తీగజాతి కూరగాయలను సాగు చేయవచ్చును. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం డివిజన్ ఉద్యాన అధికారి కోపిరి లావణ్య ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రతినిది దుగ్గి అఖిల్ ఫినోలెక్స్ డిప్ కంపెనీ ప్రతినిది రోహిత్ రైతులు విజయ్ కుమార్, ప్రవీణ్ కుమార్, జాడి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు గుండాల ఆత్మకూర్ మోటకొండూర్ మండలాలలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ



**-పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య..**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**
మంగళవారం రోజు ఆలేరు మండల కేంద్రంలో 161 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను , 441 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం గుండాల మండల కేంద్రంలో 199 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను , 390 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. తర్వాత ఆత్మకూరు మండల కేంద్రంలో 101 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను , 332 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అలాగే మోటకొండూరు మండల కేంద్రంలో 79 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను , 265 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేయడం జరిగిందని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని , అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇలా పట్టాలను పంపిణీ చేయడం జరిగిందని , ఖాళీ స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. టిఆర్ఎస్ ది కుటుంబ పాలన అని , కాంగ్రెస్ ది ప్రజా పాలన అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ హిందూ స్మశాన వాటికగా అభివృద్ధికి పెద్దపీట: జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**తెలంగాణస్టేట్ బ్యూరో భాస్కర్ చారి, జూన్ 10 మనవార్త.**
మన్సూరాబాద్ డివిజన్, జడ్జస్ కాలనీ ఫేస్-1 లో 54,40,000 లక్షల నిధుల రూపాయలతో హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పరిసర కాలనీల సంక్షేమ నాయకులతో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి అట్టి ప్రదేశంలో పర్యటించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...హిందూ స్మశాన వాటికలో అన్ని హంగులతో సీ.సీ రోడ్లు, గార్డెన్, గ్రానైట్ తో నిర్మాణం, పెయింటింగ్, ఎలక్ట్రికల్ వర్క్, కావాల్సిన ప్లంబింగ్ సామాగ్రి తదితర పనుల ఆధునికతతో స్మశాన వాటికను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని పేర్కొన్నారు. జడ్జస్ కాలనీ ఫేస్-1, జడ్జస్ కాలనీ, శుభోదయ కాలనీ, విజయశ్రీ కాలనీ, చిత్రసీమ కాలనీ, హిమపురి కాలనీ, సహారా స్టేట్స్, చండీశ్వరి కాలనీ, కమలానగర్ తదితర కాలనీల సంక్షేమ నాయకులు కలిసి ఆటోనగర్ ప్రాంత మన్సూరాబాద్ హిందూ స్మశాన వాటికు కమిటీ వేసి ఇట్టి స్మశాన వాటికకు వాచ్మెన్ ను నియమించాలని వారికి సూచించారు. మన్సూరాబాద్ కాటికాపరులు దహన సంస్కారాలకు అడ్డగోలుగా నగదు తీసుకోవద్దని, స్మశాన వాటికలో కాష్టం మాత్రమే చేయాలని బొందలు అస్సలు పెట్టకూడదని లేదంటే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల సంక్షేమ నాయకులు సయ్యద్ జానీ, దామోదర్ గౌడ్, మోహన్ రెడ్డి, బిక్షపతి, శ్రీశైలం యాదవ్, రాములు, బద్రీనాథ్, షణ్ముఖ చారి, వెంకటేశ్వర్ రెడ్డి, యాదయ్య, జనార్దన్ రావు, వెంకటేశం, సుకుమార్, శివ, అనిల్, బిజెపి నాయకులు ఆదినారాయణ రెడ్డి,మొరిశెట్టి సంతోష్ కుమార్, రాఘవేందర్,పాతూరి శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన బీ జె పీ నాయకులు..




**జమ్మికుంట, జూన్ 10(మన వార్త ప్రతినిధి):**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మరియు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి గా బండి సంజయ్ కుమార్ మొదటి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా మరియు బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం పార్టీ శ్రేణులు శ్రీ విద్యారణవాసం లో మొక్కలు నాటారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేకమైన మొక్కలు నాటాలని, దేశం కాలుష్య రహిత దేశంగా నిలవాలని దానికి అనుగుణంగా కార్యకర్తల సిద్ధం కావాలని ప్రధాని పిలుపు మేరకు జమ్మికుంట బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యు లు కోరే రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి కంకణాల రామారెడ్డి, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి గణేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లెపు రవి మరియు పట్టణంలోని పోలింగ్ బూత్ అధ్యక్షులు పొనగంటి రవి, మహేందర్ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇళ్ళందకుంటలో కవ్వపల్లి పుట్టినరోజు వేడుకలు



**జమ్మికుంట/ఇళ్ళందకుంట,10( మన వార్త ప్రతినిధి):**
డీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఇళ్ళందకుంటలో ఘనంగా నిర్వహించారు. హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షులు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఇల్లందకుంట మండల కేంద్రంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా పార్టీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా ఇల్లందకుంట మండల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ వారి జన్మదినం సందర్భంగా శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక అర్చన చేపించి, కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కవ్వంపల్లి సత్యనారాయణ డీసీసీ అధ్యక్షులుగా, ఎమ్మెల్యేగా ఒక వైపు పార్టీ బలోపేతంలో కీలకంగా పని చేస్తూ, ప్రజా ప్రభుత్వంలో వినూత్నంగా పార్టీ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్న నాయకుడు కవ్వంపల్లి సత్యనారాయణ గారని తెలిపారు. మానకొండురు నియోజకవర్గంలో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. మొదటిసారి గెలిచిన కవ్వంపల్లి సత్యనారాయణ . ఎమ్మెల్యే ఆన్ వీల్స్ పేరుతో కొత్త కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా తన నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిష్కరిస్తున్నారు. ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమానికి గానూ ప్రత్యేక వాహనాన్ని సిద్ధం చేసుకున్నారు కవ్వంపల్లి. ఈ వాహనంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పర్యటిస్తూ. అక్కడి అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహిస్తున్నారు. ప్రజల నుంచి ప్రత్యక్ష ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. రేషన్ షాపులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, స్కూళ్లను తనిఖీ చేస్తున్నారు. అధికారులతో సమావేశమై తక్షణ చర్యలు తీసుకుంటూ నిత్యం ప్రజా సేవలో నిమగ్నమయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనుమల్ల సంపత్, పెద్ది శివ, గంగారపు మహేష్, వంగ రామకృష్ణ, బొమ్మ శ్రీనివాస్, కురిమిండ్ల చిరంజీవి, సింగిరెడ్డి గోపాల్, ఎండి లాల్ మహమ్మద్, ఎడ్ల కిషన్, గొడిశాల పరమేశ్వర్, మూడెత్తుల మల్లేష్, మర్రి వీరారెడ్డి, భోగం సాయిరాం, గురుకుంట్ల స్వామి, కంచర్ల రవి, గూడెపు ఓదెల, ఆరే రమేష్ రెడ్డి, రెడ్డి సారంగం, భోగం చిరంజీవి, రేణికుంట్ల రవీందర్, మారపెల్లి వంశీ, భోగం పృథ్వి, మారపల్లి రమేష్, దంశాని రమేష్, కొత్తూరు రాజేందర్, పి విజయ్, జక్కు కుమారస్వామి, జలేందర్ రెడ్డి, రాంబాబు, ఎం రాజు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి -రెవిన్యూ సదస్సును పర్యవేక్షించిన ఆర్ డి ఓ..



**జమ్మికుంట, జూన్ 10( మన వార్త ప్రతినిధి):**
భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా జమ్మికుంట మండలం వావిలాల గ్రామంలో తహసిల్దార్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. వివిధ భూ సమస్యలపై మొత్తం 221 దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ తెలిపారు. సదస్సును రెవెన్యూ డివిజన్ అధికారి రమేష్ బాబు పర్యవేక్షించినారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నల్ల వెంకట రెడ్డి, నాయబ్ తహశీల్దార్ శ్రీనివాస్ ,గిర్దావర్లు సత్యనారాయణ ,శంకర్ , ఎం పీ ఎస్ ఓ,సర్వేయర్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.